**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు 8125972476


క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక


EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక 23 | సోమవారం 06 అక్టోబర్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8


# నేపాల్‌లో భారీ వర్షాలు

## ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు

### 51 మంది మృతి..

### పలువురి గల్లంతు



**న్యూఢిల్లీ, అక్టోబర్5:**
నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో మృతి చెందిన వారి సంఖ్య 51కి చేరింది. తూర్పు నేపాల్‌లో గత24 గంటల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో ఈ మరణాలు సంభవించాయి. అత్యధికంగా ఇల్లాం జిల్లాలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సూర్యోదయ, మంగ్సేబంగ్, దేవ్ మై ప్రాంతాల్లోనూ మరణాలు నమోదయ్యాయి. పలువురు గాయపడగా అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సహాయక సిబ్బంది తెలిపారు.



ప్రభావిత ప్రాంతాల్లో నేపాల్ సైన్యంతో పాటు పోలీసులు, ఇతర సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల్లోని వానలకు కాఠ్ మాండూ లోయలోని భాగమతి, బిష్ణుమతి సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాల్లోకి వరదనీరు చేరుతోంది. నదీ పరివాహక ప్రాంతాల్లోని రోడ్లపై ప్రయాణాలు చేయవద్దని ప్రజలను అధికారులు సూచించారు. కాఠ్ మాండూ సహా అనేక జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసి, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశం ఉందని నేపాల్ వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది. నేపాల్‌లో సంభవించిన ప్రకృతి విపత్తుపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్ ప్రజలకు భారత్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అక్కడి ప్రజలకు అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఎక్స్ వేదికగా తెలిపారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 7 జూన్ 2025 quicktodaynews.com


# ప్రాణదాతలైన వైద్యులకు సన్మానం

## మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

**మేడిపల్లి, జూలై6 (క్విక్ టుడే న్యూస్):**

మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కార్యాలయంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని ప్రాణదాత లైన వైద్యులకు సన్మాన కార్యక్ర మం జరిగింది. క్లబ్ అధ్యక్షులు వేముల నాదం గౌడ్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డాక్టర్ అమర్నా థ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివ శంకరయ్య, ఎంబిబిఎస్ రేడియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ ప్రసాద్, డెంటల్ సర్జన్ డాక్టర్ సత్య రాజు, అపోలో ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ చక్రపా ణి ఘనంగా సన్మానం అందుకు న్నారు. ఈ కార్యక్రమానికి లయ న్స్ క్లబ్ చైర్‌పర్సన్ లయన్ మరియాల అశోక్ గుప్తా, లయన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ లయన్ పల్లె బాలరా జు గౌడ్, లయన్ బింగి బిక్షపతి, లయన్ మహేందర్ రావు, లయన్ శారదా గౌడ్, లయన్ సావిత్రి, లయన్ దుర్గా, లయన్ చందన, లయన్ ప్రభాకర్, లయన్ సందీప్ హాజరయ్యారు. మేడిపల్లి క్లబ్‌లో కొత్తగా చేరడానికి ఆసక్తి చూపిన శైలజ గౌడ్, ఘట్‌కేసర్‌లో కొత్త క్లబ్ ఏర్పాటు చేయనున్న లయన్ సారా శ్రీనివాస్ గౌడ్, బచ్చు నాగేష్ గుప్తా, ఎన్. నర్సింగ్ రావు, ఎస్. రాజు, బి. శ్రీలక్ష్మి, వి. హిమబిందు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారు. కార్యక్రమానికి వచ్చిన వైద్యులకు, ఘట్‌కేసర్ కొత్త క్లబ్ సభ్యులకు, మేడిపల్లి లయన్స్ క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.









RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 7 జూన్ 2025
quicktodaynews.com
2

# మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం




**మేడ్చల్ మల్కాజిగిరి, జూలై7 (వన్ నేషన్):** మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కార్యాలయంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని ప్రాణదాత లైన వైద్యులకు సన్మాన కార్యక్ర మం జరిగింది.క్లబ్ అధ్యక్షులు వేముల నాదం గౌడ్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డాక్టర్ అమర్నాథ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివ శంకరయ్య, ఎంబిబిఎస్ రేడియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ ప్రసాద్, డెంటల్ సర్జన్ డాక్టర్ సత్య రాజు, అపోలో ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ చక్రపా ణి ఘనంగా సన్మానం అందుకున్నారు.ఈ కార్యక్రమానికి లయ న్స్ క్లబ్ చైర్‌పర్సన్ లయన్ మరియాల అశోక్ గుప్తా, లయన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ లయన్ పల్లె బాలరా జు గౌడ్, లయన్ బింగి బిక్షపతి, లయన్ మహేందర్ రావు, లయన్ శారదా గౌడ్, లయన్ సావిత్రి, లయన్ దుర్గా, లయన్ చందన, లయన్ ప్రభాకర్, లయన్ సందీప్ హాజరయ్యారు. మేడిపల్లి క్లబ్‌లో కొత్తగా చేరడానికి ఆసక్తి చూపిన శైలజ గౌడ్, ఘట్‌కేసర్‌లో కొత్త క్లబ్ ఏర్పాటు చేయనున్న లయన్ సారా శ్రీనివాస్ గౌడ్, బచ్చు నాగేష్ గుప్తా, ఎన్. నర్సింగ్ రావు, ఎస్. రాజు, బి. శ్రీలక్ష్మి, వి. హిమబిందు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారు. కార్యక్రమానికి వచ్చిన వైద్యులకు, ఘట్‌కేసర్ కొత్త క్లబ్ సభ్యులకు, మేడిపల్లి లయన్స్ క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

